కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్‌: సరూర్‌నగర్‌/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.25, వంకాయ రూ.23, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.40, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.38, కాలిఫ్లవర్‌ రూ.18, క్యాబేజీ రూ.18, క్యారెట్‌ రూ.50, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.22, గోకరకాయ రూ.45, దోసకాయ రూ.18, సొరకాయ రూ.13, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.45, చామగడ్డ రూ.23, మునగ రూ.105, కందగడ్డ రూ.45, బీట్‌రూట్‌ రూ.33, కీర రూ.23, బీన్స్‌ రూ.45, క్యాప్సికమ్‌ రూ.50. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న అమర్నాథ్‌రావు

దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్‌కేపురం డివిజన్‌ చిత్రలేవుట్‌ కాలనీలో లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ నల్గొండ హైట్స్‌, లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ హైదరాబాద్‌ క్యాపిటల్‌ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని లయన్స్‌ క్లబ్‌ 320–డీ గవర్నర్‌ లయన్‌ అమర్నాథ్‌ రావు ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమరేందర్‌రెడ్డి, రమాదేవి, ముస్కు అంజిరెడ్డి, మల్లికార్జున్‌ రావు, పోచంపల్లి ఇంద్రసేనరెడ్డి, విజయ, మన్నన్‌,భారత రాజేంద్ర ప్రసాద్‌ పాల్గొన్నారు.

ఇంకారాని బతుకమ్మ చీరలు

చాదర్‌ఘాట్‌: నేటి నుంచి బతుకమ్మ వేడుకలు ప్రారంభం కానున్నా మలక్‌పేట సర్కిల్‌కు ఇంకా బతుకమ్మ చీరలు రాలేదు. రాజకీయ నాయకులు, మహిళా గ్రూప్‌ సంఘాలు కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారని వారికి సమాధానం చెప్పలేకపోతున్నామని అధికారులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



కార్పొరేటర్‌ను సన్మానిస్తున్న కాలనీ వాసులు

ఎల్‌బీనగర్‌: కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఎస్‌కేడీ నగర్‌ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం కార్పొరేటర్‌ను కలిసి కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. ఎలాంటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం కార్పొరేటర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

బ్యాగులు, పుస్తకాల అందజేత



బ్యాగులు, పుస్తకాలు అందుకున్న విద్యార్థులు

నాగోలు: గ్లోబల్‌ ఫౌండేషన్‌–స్మైల్‌ ఆల్‌వేస్‌ ఫౌండేషన్‌ సంయుక్తంగా ఎల్‌బీనగర్‌ పరిధిలోని వివిధ కాలనీలో ఉప్పల్‌ పరిధి లక్ష్మారెడ్డి స్లమ్‌లోని 100 మంది పేద విద్యార్థులకు ఉచితంగా స్కూల్‌ బ్యాగులు, పుస్తకాలు, పెన్లు, పెన్సిల్స్‌తో పాటు బియ్యం, పిండి, పప్పులు నూనె వంటి అవసరమైన సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పీ గ్లోబల్‌ వరల్డ్‌ లీడర్‌ రాకేష్‌, స్మైల్‌ ఆల్‌వేస్‌ ఫౌండేషన్‌ డైరెక్టర్‌ కోడి సుధామనుడు మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

పార్కు ప్రారంభం



పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: వనస్థలిపురం డివిజన్‌ పరిధి ఎఫ్‌సీఐ కాలనీ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎఫ్‌సీఐ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. హుడా చైర్మన్‌, ఎమ్మెల్యేగా పలు కాలనీలలో ఎన్నో పార్కులను అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చింతల రవికుమార్‌, శ్రీధర్‌గౌడ్‌, మధుగౌడ్‌ పాల్గొన్నారు.



ఆటపాటలతో విద్యార్థుల సందడి



దిల్‌సుఖ్‌నగర్‌ రవీంద్రభారతి స్కూల్‌ వద్ద



అల్కాపురిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మతో విద్యార్థిని తపస్వి

తీరొక్క పూవై.. గౌరమ్మ కొలువై



ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

ఆటపాటలతో మహిళల సందడి

బతుకమ్మ సంబరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎల్‌బీనగర్‌, మలక్‌పేట నియోజకవర్గాల్లో మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రంగురంగుల పువ్వులతో అందంగా బతుకమ్మను పేర్చి ఆడిపాడి సందడి చేశారు.పలు పాఠశాలల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.

–ఎల్‌బీనగర్‌, మలక్‌పేట జోన్ల బృందం



బతుకమ్మ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి, కమలాసుధీర్‌రెడ్డి





ఎల్‌బీనగర్‌ అభితేజ సంతోష్‌నివాస్‌ అపార్ట్‌మెంట్‌లో..



మన్సూరాబాద్‌ పెద్దచెరువు ప్రాంగణంలోని నిమజ్జన కొలను వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నాగోలు డివిజన్‌ జైపురికాలనీలోని భాగ్య ఎన్‌క్లేవ్‌ అపార్ట్‌మెంట్‌లో బతుకమ్మ వేడుకల్లో మహిళలు



మన్సూరాబాద్‌ సహారాస్టేట్స్‌కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కర్మన్‌ఘాట్‌ శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థులు



సైదాబాద్‌ త్రివేణీనగర్‌ కాలనీలో బతుకమ్మ వేడుకల్లో మహిళలు



హయత్‌నగర్‌లోని డిఫెన్స్‌ కాలనీలో..



సెంట్రల్‌బ్యాంక్‌కాలనీలోని ఉమా నాగలింగేశ్వరస్వామి దేవాయలంలో..



ప్రభాత్‌నగర్‌ కాలనీలో..

శరన్నవరాత్రికి ఆలయాలు ముస్తాబు




సైదాబాద్‌: దసరా పండుగ పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించే దేవీ శరన్నవరాత్రి వేడుకలకు అమ్మవారి ఆలయాలు సర్వాంగ సుందరంగా సిద్ధమయ్యాయి. నిర్వాహకులు ఆలయాలకు రంగులు వేసి, పలు రకాల పూలు విద్యుత్‌ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. సైదాబాద్‌ మాతామైదాన్‌లో కొలువుదీరిన విజయదుర్గా మాతా ఆలయం, జీవన్‌జ్యోతి సంఘం లోని జయదుర్గా మాతా ఆలయం , ఐఎస్‌సదన్‌ డివిజన్‌ పెద్దతోటలోని వాగామ్రి మాతా ఆలయాలు నవరాత్రి వేడుకలకు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.

మన్సూరాబాద్‌లో..



మన్సూరాబాద్‌: మన్సూరాబాద్‌ పోచమ్మ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. దేవాలయం చుట్టూ రంగురంగుల విద్యుత్‌ దీపాలను, ఆలయం ఎదుట భారీ సెట్టింగ్‌ను ఏర్పాటు చేశారు. హయత్‌నగర్‌ పరిధిలోని వినాయకనగర్‌కాలనీలోని కనకదుర్గా అమ్మవారు, నాగోలు డివిజన్‌ పరిధి శ్రీసాయినగర్‌ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పోచమ్మ దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాల నిర్వహణపై ఆలయ కమిటీ చైర్మన్‌ కొప్పుల విఠల్‌రెడ్డి అధ్యక్షతన ఆలయ కమిటీ నేతలు ఆదివారం ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఈ నెల 29న అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు.

కర్మన్‌ఘాట్‌లో..



చంపాపేట: కర్మన్‌ఘాట్‌ శ్రీధ్యానంజనేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలోని అమ్మవారి ఉప ఆలయాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ప్రతీరోజు ఉదయం 6 గంటలకు మూలవిరాట్‌కు అభిషేకం, అలంకరణ, హారతి, అనంతరం అభిషేకాలు సాయంత్రం 5 నుంచి శ్రీసరస్వతీ మాత ఆలయంలో ప్రత్యేక విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ లావణ్య స్పష్టం చేశారు.

ఆర్‌కేపురంలో..

దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్‌కేపురంలోని ఆదిపరాశక్తి శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయం సుందరంగా అలంకరించినట్లు ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్‌ తెలిపారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు ప్రత్యేక దర్శనం ఇవ్వనున్నారు. ఆర్‌కేపురంలో శ్రీ ప్రత్యంగిరా అమ్మవారి ఆలయంలో శరన్నరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించే అందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.



జీవో 99ను సవరించాలి

మన్సూరాబాద్‌: మాల జాతిని అణచి వేయాలనే కక్ష్యతో సీఎం రేవంత్‌రెడ్డి జీవో నెంబర్‌ 99 ప్రవేశపెట్టి ఎస్సీలోని 58 కులాలకు అన్యాయం చేస్తున్నారని. వెంటనే ఆ జీవోను సవరించాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు డాక్టర్‌ మందుల భాస్కర్‌, బేర బాలకిషన్‌ డిమాండ్‌ చేశారు. ఆదివారం ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే సుధీర్‌ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రూప్‌–3లో ఉన్న మాల, మాల ఉపకులాలకు విద్యా, ఉద్యోగాల్లో రోస్టర్‌ పాయింట్‌ 22 సృష్టించి విద్యార్థులు ఉన్నత చదువులు చదవకుండా, ఉద్యోగాలు పొందకుండా, ఉద్యోగం పొందిన వారు ప్రమోషన్‌ పొందకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావు, శేఖర్‌, పెద్దకృష్ణ, కిషన్‌, సంతోష్‌, కిషోర్‌, అర్జున్‌ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్‌కేపురం డివిజన్‌ చిత్రాలేవుట్‌ కాలనీలో అనాథ విద్యార్థి గృహంలో ఆదివారం కొత్తపేటలోని మాక్సి విజన్‌ ఐహాస్పిటల్స్‌ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు చేశారు. 32 మందికి కంటిచూపు సమస్యలు ఉన్నాయని అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గృహ అధ్యక్షులు మార్గంరాజేష్‌, అడ్వైజరీ చైర్మన్‌ సేసిమోహన్‌, కౌన్సిలర్‌ రవితేజ, డాక్టర్‌ సరతి, మేనేజింగ్‌ డైరెక్టర్‌ సింగం శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

పండ్లు, సరుకుల పంపిణీ



విద్యార్థులకు సరుకులు పంపిణీ చేస్తున్న రామారావు

వనస్థలిపురం: కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకులు, హైదరాబాద్‌ మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ నేలపాటి రామారావు జన్మదిన వేడుకలు ఆదివారం వనస్థలిపురంలో ఘనంగా జరిగాయి. తన జన్మదినం సందర్భంగా రామారావు వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, శాంతినికేతన్‌ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా రామారావుకు పలు కాలనీల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

ఉరేసుకుని వృద్ధురాలి ఆత్మహత్య

చైతన్యపురి: చెరువు కట్ట రెయిలింగ్‌కు ఓ వృద్ధురాలు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సరూర్‌నగర్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్‌ సైదిరెడ్డి వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం చెరువు కట్ట రెయిలింగ్‌ రాడ్‌కు గుర్తు తెలియని ఓ వృద్ధురాలు ఉరేసుకున్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

చికిత్సపొందుతున్న మహిళ మృతి

హస్తినాపురం: చికిత్స పొందుతూ గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటు చేసుకుంది. సాగర్‌ రహదారిపై ఉన్న విపస్యధ్యానకేంద్రం దగ్గర ఈ నెల 13న గుర్తుతెలియని మహిళ 55) స్పృహ కోల్పోయి కిందపడి ఉన్నట్లు స్థానికుల సమాచారం మేరకు పోలీసులకు ఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

చెరువులో మృతదేహం

చైతన్యపురి: సరూర్‌నగర్‌ చెరువులో వ్యక్తి మృతదేహాన్ని సరూర్‌నగర్‌ పోలీసులు గుర్తించారు. ఇన్‌స్పెక్టర్‌ సైదిరెడ్డి వివరాల ప్రకారం.. ఆదివారం చెరువులో మృతదేహం ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని బయటకు తీయించి ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడికి వయస్సు 40–45 ఏళ్లు ఉంటుందని ముస్లిం వర్గానికి చెందిన వ్యక్తి అని సంబంధీకులు ఉంటే పోలీస్‌ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు.

నేటి నుంచి శ్రీసాయినామ శతకోటి మహాజప యజ్ఞం



పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

చైతన్యపురి: దక్షిణ షిరిడీగా ప్రసిద్ధి చెందిన దిల్‌సుఖ్‌నగర్‌ సాయిబాబా సంస్థాన్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో లోక కల్యాణం కోసం సోమవారం నుంచి శ్రీసాయి నామ శతకోటి (100 కోట్లు) మహా జప యజ్ఞం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బీవీ.శ్యామ్‌కుమార్‌ తెలిపారు. ఆదివారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. దేశంలో ఎక్కడ నుంచైనా భక్తులు, ఏ భాషలో అయినా సాయినామ జపం చేసి వివరాలను 9492646780, 8500966566 వాట్సాప్‌ ద్వారా పంపితే జప సంఖ్యను నిత్యం తెలియజేస్తామన్నారు. ఫిబ్రవరి 4 వరకు ఓంసాయిరామ్‌, శ్రీసాయినాథాయ నమః, ఓం సాయి శ్రీసాయి జయజయసాయి అను నామాలతో జపం చేయాన్నారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యాదయ్య, గుండమల్లయ్య, నర్సింహగుప్తా, ఆత్రేయ, శ్యామలరావు, కృష్ణవేణి పాల్గొన్నారు.

అమావాస్య అన్నదానం



అన్న ప్రసాద వితరణ చేస్తున్న శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: జై వాసవి అన్నపూర్ణ వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్‌ జాతీయ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌ గుప్తా పాల్గొన్నారు. ప్రతి అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్న జై వాసవి అన్నపూర్ణ ఆర్య వైశ్య సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అశోక్‌, అనిల్‌, సాయి రమేష్‌ పాల్గొన్నారు.

జడ్జెస్‌కాలనీలో..

మన్సూరాబాద్‌: జడ్జెస్‌కాలనీలోని శివాలయం గోశాల ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా గోమాత పూజ, లక్ష్మిగణపతి హోమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మన్సూరాబాద్‌ కార్పొరేటర్‌ కొప్పుల నర్సింహారెడ్డి, బీజేపీ ఎల్‌బీనగర్‌ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- అమావాస్య అన్నప్రసాద కార్యక్రమానికి బీఆర్‌ఎస్‌ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న దానానికి రూ.5 వేలు విరాళం అందజేశారు.

ఫ్యాషన్‌.. గ్రాడ్యుయేషన్‌





నేషనల్‌ ఇనిస్టిట్యూట్‌ ఆఫ్‌ ఫ్యాషన్‌ డిజైనింగ్‌(ఎన్‌ఐఎఫ్‌డీ) హైదరాబాద్‌ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నాగోలు శుభం కన్వెన్షన్‌లో ఫ్యాషన్‌ షో, గ్రాడ్యుయేషన్‌ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్స్‌ ర్యాంపు వాక్‌తో అదరగొట్టారు. గ్లోరియస్‌ మిస్‌ ఇండియా 2025 పూజపటేల్‌, మిస్‌ ఇండియా రన్నర్‌ ఆఫ్‌ సిమ్రాన్‌ పారిక్‌ పాల్గొని ప్రతిభ కలిగిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. -నాగోలు